# తీపిగుర్తులు

## హాస్యబ్రహ్మ శంకరనారాయణ




వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా

# తీపిగుర్తులు

హాస్యబ్రహ్మ డా. శంకర నారాయణ

Cell : 80083 33227

First Edition: April, 2017

ISBN: 1-892408-57-0

Publication # 66

© Author

E-mail: hasyabrahma@gmail.com

***Published by:***

**Vanguri Foundation of America (Houston, TX)**

**Dr. Chitten Raju Vanguri** (President)

P O Box 1948, Stafford, TX 77497

Phone: 832 594 9054

E-mail: vangurifoundation@gmail.com

**Vamsee Ramaraju** (Managing Trustee)

Hyderabad – 501 505, Cell : 98490 23852

E-mail : ramarajuvamsee@yahoo.co.in

***For Copies: in North America :***

E-mail:vangurifoundation@gmail.com

***For copies in India :***

Navodaya Book House, Opp. Arya Samaj Mandir

Badi Chowdi, Hyderabad, Telangana State

And wherever good books are sold in Andhra Pradesh & Telangana.

Price: Rs.**150/-** (India)

Tax Deductible Donation: US$ **25.00** (USA U.S Federal tax ID: 76-0444238)

***DTP & Printing***

**Sri Uday Printers**

D.No. 3-5-170 / 1 /8 / 1 / A

Narayanaguda, Hyderabad, Ph : 040 - 64511385

# తీపిగుర్తులు

## గుడ్డి నమ్మకం :

మా అమ్మ పేరు వెంకట నరసమ్మ. నాలో ఉన్న హాస్యాన్ని ముందుగా కనిపెట్టింది ఆమే. నన్ను ఇప్పుడు ఎంతోమంది 'బోర్న్ ఫన్నింగ్' అంటుంటారు. కానీ నేను 'బోర్న్ కన్నింగ్' అని చాటిచెప్పింది మా అమ్మ ! 'నేను పుట్టాను ... ఈ లోకం నవ్వింది' అన్న మాట సంగతేమో కానీ పురిటి మంచం మీద నుంచే నేను నవ్వులాట మొదలెట్టానట ! సుందరాకారుణ్ణని కాదు కానీ సహజంగా ఉండే కుతూహలం కొద్దీ మా అమ్మను, నన్ను చూడటానికి మా ఇంటి చుట్టు పక్కల అమ్మలక్కలందరూ వస్తూండే వాళ్లట. ఇలా ఎవరైనా వచ్చినప్పుడు నేను కళ్లు గట్టిగా మూసుకుని ఉండేవాణ్ణట. వాళ్లేమో, నేను కళ్లు తెరవాలని చూసేవాళ్లట. ఎంతసేపున్నా నేను తెరిస్తే కదా ! అది చూసి వాళ్లు 'నరసమ్మ కొడుకు గుడ్డి వాడేమోనే పాపం' అని జాలి జాలిగా చెప్పుకునేవాళ్లట. ఆ ఆడవాళ్లు గడప దాటగానే నేను కళ్లు తెరిచి నవ్వేవాణ్ణట ! నువ్వు ఎంత కంత్రీ వాడివిరా అని మా అమ్మ ఎప్పుడూ ఈ ఉదంతం చెబుతూ ఉండేది. 'గుడ్డి'గా నమ్మడం వాళ్ల తప్పు. గుడ్డిగా నవ్వడంలో తప్ప నాదేం తప్పు ఉంది ... సొల్లండి ! అన్నట్టు మాది మంగినపూడి అనే గ్రామం. అప్పటి దర్శి తాలూకా. ఇప్పుడది ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లాలో ఉంది.

**దొంగా ? దొరా ? :**

ఎందుకు పుట్టానా ? అని కొంతకాలం, సరిగ్గా అదే రోజున ఎందుకు పుట్టానా ? అని మరికొంత కాలం ఏడవడంతోనే గడిచిపోతోంది నా బతుకంతా! ఇది ఊరికే చెప్పడం కాదు. నేను ఎవరికీ ఇష్టం ఉండని అమావాస్య రోజు పుట్టాను. అదీ మామూలు అమావాస్య కాదు, మహాలయ అమావాస్య. అదీ మిట్ట మధ్యాహ్నం 12.22కి ! అప్పుడే అనుమానం వచ్చి మా తాతగారు నా జాతకం వేయిస్తే 'వీడు దొర అన్నా అవుతాడు దొంగ అన్నా అవుతాడు' అని జ్యోస్యులు చెప్పారట. వాళ్ల సొమ్మేం పోయింది ? ఏమైనా చెబుతారు ! చచ్చే చావు నాది కదా ! అయినా వాళ్లు చెప్పింది నిజమే. ఎలాగూ దొరను కాలేకపోయాను. మిగిలింది దొంగే కదా ! దొరగా ఎలాగయినా బతకొచ్చు. దొంగగా బతకాలంటే ఎంత కష్టం ! రోజూ 'నైట్ డ్యూటీ'లు కూడా చేయాల్సి వస్తుంది (ఈ రోజుల్లో దొంగలకు ఆ శ్రమ తప్పిందనుకోండి). అందుకనే దొంగల గురించి నేనొక భాష్యం చెప్పదలచు కున్నాను. మనుషులు రెండు రకాలు. దొరికిన దొంగలు కొంతమంది అయితే, దొరకని దొంగలు మరికొంతమంది. 'దొరికిన వాడు దొంగ' అని పెద్దలు చెబితే, దొరకని వాడు దొర అని నేను చెప్తాను !

**తొలి హాస్యావధానం :**

శంకర నారాయణ అనగానే హాస్యావధానం గుర్తుకొస్తుంది. ఎవరెవరో ఎన్నెన్నో ప్రశ్నలు అడుగుతుంటారు. నేను ఏదో చెబుతుంటాను. వాటన్నింటినీ ఎప్పటికప్పుడు జాగ్రత్తగా మర్చిపోతుంటాను. నాకు నాలుగేళ్ల వయస్సప్పుడు అనుకుంటా ... ఒకసారి మా ఇంటికి ఒకాయన వచ్చాడు. పేరు సత్యనారాయణ. ఆయన ఎవరో నాకు తెలియదు. ఆయన నా పాలబడ్డాడు పాపం ! నన్ను పిలిచి దగ్గరకు తీసుకుని, 'నీకు పెళ్లి చేస్తాను ... చేసుకుంటావా ?' అని అడిగాడు. 'చేసుకుంటాను' అని ధీమాగా చెప్పాను. దాంతో ఆ పెద్దమనిషి 'పెళ్లి చేసుకుని ఏం చేస్తావు ?' అని అడిగాడు. ఇంతకీ నీకు పెళ్లయ్యిందా అని అడిగాను ! అయ్యిందన్నాడాయన. 'అయితే ... పెళ్లి చేసుకుని నువ్వు ఏం చేశావో, నేనూ అదే




చేస్తాను' అని చెప్పాను. దాంతో ఆయన తానేం చేశాడో చెప్పలేక గమ్మునుండి పోయాడు. ఎవడూ ఏమీ చెయ్యలేడని అప్పట్లో నాకు తెలియదు ! ఇదే నా అసలు సిసలు తొలి 'హాస్యావధానం'. పెళ్లి చేసుకుంటాను గానీ నాకు పనికొచ్చే కూతురు నీకు ఉందా ? అని నేను ఎందుకు అడగలేదా ? అని ఇప్పటికీ బాధ పడుతూంటాను! ఎప్పటికీ బాధపడుతుంటాను.

**తాత రాత !**

అందరికీ గీత బ్రహ్మ రాస్తాడు. కానీ మా తాత రాత హాస్యబ్రహ్మ (నేనన్న మాట) రాశాడు. ఆ విషయం ముందు తెలియక మా తాత ఇబ్బంది పడిపోయాడు. మా తాత దగ్గర మధ్యలో బంగారు పొన్ను పొదిగిన వెండి కంచం ఉండేది. ఆయన కంచం అరచేతిలో పెట్టుకుని అన్నం కలిపి, నాకు ముద్దలు పెట్టేవాడు. ఆ కంచం నా చేతికి ఇమ్మని అడిగేవాణ్ని. ఇచ్చేవాడు కాదు. నాకు విపరీతంగా కోపం వచ్చేసేది. ఒకసారి 'ఇవ్వాల్సిందే' అని హఠం చేశాను. 'నేను చనిపోయాక ఆ కంచం నీదే' అని మా తాత ఎన్నికల హామీ ఇచ్చేశాడు. అదే ఆయన చావుకొచ్చింది.

అప్పటి నుంచి రోజూ పొద్దున్నే మా తాత దగ్గరికి వెళ్లడం, 'తాతా నువ్వు ఎప్పుడు చచ్చిపోతావు? ఆ కంచం నాకు ఎప్పుడు వస్తుంది ?' అని అడగటం ... ఇదీ వరస. తాత జవాబు చెప్పలేక ఇరకాటంలో పడిపోయేవాడు. అదేంటో నేను ఆ మాట అడగడం మొదలు పెట్టిన 15 రోజులకే ఆయన పోయాడు (స్వర్గస్తులయ్యారని చెప్పలేను ... తగిన సాక్ష్యాధారాలు నా దగ్గర లేవు కాబట్టి). ఆయన పేరు తురిమెళ్ల సుబ్బయ్య. వెంకటగిరి ఆస్థానంలో తహసీల్దారు. అయితేనేం నా దగ్గర ఆయన పప్పులు ఉడకలేదు. ఆత్మరక్షణకు 'స్టెప్పులు' తీసుకోలేకపోయాడు !

**అగెయిన్ !**

మనుషుల తెలివితేటలు పుట్టుకతోనే తెలిసిపోతాయంటారు. మిగిలిన వారి సంగతి ఎలా ఉన్నా నా మెదడు పువ్వు పుట్టగానే పరిమళించి, ఇతరుల చెవిలో పెట్టేంతగా ఎదిగిపోయింది. మా ఆరో తరగతి పరీక్షల్లో ఒకరోజు ... ఇంగ్లీషు పరీక్ష జరుగుతోంది. అందులో 'గెయిన్' అనే మాటకు వ్యతిరేక పదం రాయమన్నారు. చిన్న వాణ్నయినా ఒక పద్ధతి ప్రకారమే రాశాను. గెయిన్‌కు అగెయిన్ వ్యతిరేక పదం అని రాశాను. పరీక్ష హాలు నుంచి బయటకు వచ్చాక చెబితే అందరూ నవ్వారు. నేను ససేమిరా ఒప్పుకోలేదు. సత్యం వ్యతిరేక పదం అసత్యం అయినప్పుడు గెయిన్‌కు అగెయిన్ ఎందుకు కాదు ? వ్యాకరణంలో నాకు నోబెల్ బహుమానం ఇప్పించకుండా ఇదేం అవమానం ?

**మానందా బస్ :**

మహదానందంగా చెప్పాల్సిన విషయం ఇది ! నేను పుట్టింది మంగినపూడి అని చెప్పా కదా ! అది గజ్జలకొండ (ప్రకాశం జిల్లా) రైల్వేస్టేషన్‌కు దగ్గర్లో ఉంటుంది. ఇప్పుడు పరిగెత్తడం అలవాటు లేనట్టే, చిన్నప్పుడు నడవడం అలవాటు లేదు నాకు. అయిదో తరగతి అయ్యేంత వరకూ ఇదే వరస. ఇదే ప్రయాస. ఆ పరిగెత్తడంలోనూ ఓ ప్రత్యేక పద్ధతి. వీధుల మలుపులు వస్తే చేతుల్ని స్టీరింగు తిప్పుతున్నట్టు తిప్పుతూ పరిగెత్తేవాణ్ని. మా ఊళ్లోని జనం నన్ను మానందా బస్ అనేవాళ్లు. ఇది 50 ఏళ్ల నాటి సంగతి. ఆ రోజుల్లో దర్శి అసెంబ్లీ నియోజకవర్గం

శాసనసభ్యుడు మహానందగారి జీపు మా ఊరికి వస్తుండేది. మా ఊరి జనానికి జీపే బస్సు. దాన్ని తోలుతున్నట్టుగా ఫీలయిపోతూ నేను పరిగెత్తుతుండేవాణ్ని. అందుకే నన్ను మానందా బస్ అనేవాళ్లన్నమాట. ఇదీ ఆనాటి యాత్రా సిలబస్సు!

**పనివాడు ... తినేవాడు :**

పెరిగి పెద్దయ్యాక ఎవరికైనా పేరొస్తుంది. నా సంగతి అలాకాదు. నేను పుట్టగానే పేరు సంపాదించుకున్నాను. మా తాతగారి పుణ్యమా అని ఇది జరిగింది. ఏమాట కామాటే చెప్పుకోవాలంటే మా నాన్న 'త్యాగం' కూడా చెప్పుకోక తప్పదు. మా తాత తురిమెళ్ల సుబ్బయ్యగారు వెంకటగిరి రాజావారి ఆస్థానంలో తహసీల్దారుగా పనిచేశారు. అయితే ఆయన పుత్రరత్నమైన మా నాన్న మాత్రం ఏడో తరగతే ఎక్కువని చదువుకు ఫుల్‌స్టాప్ పెట్టారు. ఉద్యోగం సద్యోగం అంటూ ఏదీలేదు. తహసీల్దార్ కొడుకు కూడా పనిచేస్తే, ఇంకేమన్నా ఉందా ? "ఉద్యోగం పురుష లక్షణం ... నిరుద్యోగం మహా పురుష లక్షణం" అన్నాడు పఠాభి. అందుకని మా నాన్న మా తాత బతికి ఉన్నంతవరకు మహాపురుషుడిగా బతికాడు. కొడుకు ప్రయోజకుడు కాలేదే అని మా తాతకు కోపం. మా నాన్నకు చెడ్డపేరు వస్తుంటే నేను తట్టుకో గలనా ? అందుకే అర్జంటుగా పుట్టుకొచ్చాను. నేను పుట్టగానే మా



తాతకు పరమానందం కలిగింది. నాలో గొప్ప పనిమంతుడు కనిపించాడు. అంతే. ఒక సూత్రం తయారుచేశాడు. 'పనివాడి కడుపున తినేవాడు పుడతాడు. తినేవాడి కడుపున పనివాడు పుడతాడు' అని ! ఈ సూత్రం ప్రకారం మా తాత పనివాడు, మా నాన్న తినేవాడు, నేనేమో పనివాణ్ని ... అహ్హాహ్హా.

ఒకరకంగా మా నాన్న అదృష్టవంతుడే. మా తాత పండితుడు కాకపోవడమే ఆయన అదృష్టం. ఆయన పండితుడే అయితే "పండిత పుత్రః పరమ శుంఠః" అన్నమాట పడాల్సి వచ్చేది. ఆ పరిస్థితి రాలేదు. గాడ్ ఈజ్ గ్రేట్ !

**శ్రమయేవ 'వంద'నం :**

పిల్లల్ని ప్రయోజకుల్ని చేయడం అంటే మాటలు కాదు. పెద్దలు నానా అవస్థలు పడతారు. ప్రయోజకులు కావడమంటే డబ్బులు సంపాదించడమే కదా! మా తాతకు చండశాసనుడిగా పేరు. ఏమీ సంపాదించని మా నాన్నను చూసి ఆయన ఎప్పుడూ చిర్రుబుర్రులాడేవారట. ఒక్కసారి కోపం కట్టలు తెంచుకొని పోయి మా నాన్నను ఇంటి నుంచి బయటికి నెట్టేశాడట ! వంద రూపాయలు సంపాదించు కొచ్చిన తర్వాతనే ఇంటికి రమ్మన్నారట ! అయినా మా నాన్న వంద రూపాయలు సంపాదించిన దాఖలాలు లేవు. అయినా ఇంటి కొచ్చేశాడు. మా తాతగారు ఏమీ చేయలేక చేతులెత్తేశారు. పుత్రప్రేమ కన్నా గొప్పది ఏముంటుంది? దానిని ఎవరు జయించగలరు ?

**పోలేరమ్మ భగవద్గీత :**

భగవద్గీత ఎవరు చెప్పారంటే శ్రీకృష్ణ పరమాత్ముడని అందరూ చెబుతారు. నేను మాత్రం ససేమిరా నమ్మను. మా ఊరి పోలేరమ్మ చెప్పింది. అది నేను చెవులారా విన్నాను. శ్రీకృష్ణుడి భగవద్గీత పెద్దలకు మాత్రమే అర్థం అవుతుంది. కానీ మా పోలేరమ్మ భగవద్గీత నోట్లో వేలు వేసుకున్న చిన్న పిల్లలకు కూడా అర్థమై పోయింది. మా ఊళ్లో అదేదో పండగ కానీ పోలేరమ్మ దగ్గరికి అందరూ కుంకుమ బండ్లు కడతారు. అందులో ఇబ్బంది లేదుకానీ ఈ బండ్ల దగ్గర వివిధ వంశాల, కుటుంబాలకు మధ్య తెగ పోటీ ఉంటుంది. పేచీ ఉంటుంది. మా కుంకుమ

బండి ముందు పోవాలంటే మా కుంకుమ బండి ముందు పోవాలని పోట్లాడు కుంటారు. వేరేవాళ్ల బండి ముందుకు పోతుంటే అడ్డం పడతారు. నేను రెండో తరగతి చదువుతున్నప్పటి సంగతి. కుంకుమ బండ్ల గొడవ జరిగింది. ఇటువంటి సందర్భాల్లో పూనకాలు కూడా వస్తుంటాయి. గొడవల మధ్యలో విసిగిపోయి బండి నడుపుతున్న పెద్దమనిషి 'ఏమనుకున్నావో బండి ఆపేస్తాను' అని హెచ్చరించాడు. క్షణాల్లో ఒకామెకు పోలేరమ్మ పూనకం వచ్చింది. "నువ్వెవడివిరా ఆపడానికి ... నేనే ఆపేస్తాను" అని పోలేరమ్మ అంది. అంతే. బండి ఆగిపోయింది. అటు చూస్తే ఊరంతా తగలబడిపోతోంది. అంతా చెల్లా చెదరయ్యారు. బతుకు బండి ఆగిపోకుండా చూసుకోవాలికదా. ఎవరి గొడవ వారిది కదా. భక్తిదేముంది తీరిగ్గా చూసుకోవచ్చు. భుక్తి ముఖ్యం కదా ! అయితే కథ అంతటితో ముగియలేదు. ఊళ్ళో అదిగో అక్కడ తగలబడిపోతున్నదంటే, ఇదిగో ఇక్కడ తగలబడి పోతున్నదని ఒకటే పుకారు. మా ఊళ్లో అన్నీ పూరిళ్లే. అందరూ భయపడుతూ, భయపడుతూ సామాన్లన్నీ బయటికి తెచ్చుకోవడం, తర్వాత లోపల పెట్టుకోవడం రోజూ ఇదే వరస. పదిరోజుల పాటు ఇదే గొడవ. ఎక్కడ ఏమీ తగలబడలేదు కానీ అమ్మవారి కోపమా అని అందరి గుండెలూ రగిలిపోయాయి !

**నా 'నామ' మెంత రుచిరా ? :**

నా పేరు వినగానే ఆహా శంకరా ! అని కొంతమంది, ఓహో నారాయణ అని మరికొంతమంది అంటుంటారు. దానికితోడు నడమంత్రపు సిరిలా (హాస్య) బ్రహ్మ కూడా తోడయి త్రిమూర్తుల లెక్క పూర్తయింది.

నా జన్మ విశేషం శ్రీశైలం మల్లన్న అనుగ్రహ విశేషం అని మా తల్లిదండ్రుల నమ్మకం. నేను పుట్టడానికి పదేళ్ల ముందు ఇద్దరు అన్నయ్యలు, ఒక అక్కయ్య మరణించారట. అన్నయ్యల్లో ఒకరిపేరు ఆంజనేయులు, ఇంకొకరి పేరు హనుమంతరావు అట. ఇద్దరికీ హనుమంతుడి పేర్లు ఎందుకు పెట్టుకున్నారో తెలియదు. పోనీలే 'హనుమంతుడి' చేష్టలతో నేను పుట్టబట్టి మా తల్లిదండ్రులకు లోటు తీరి ఉంటుంది.

అన్నయ్యలిద్దరు, ఒక అక్కయ్య చనిపోయాక మా అమ్మ శ్రీశైలస్వామికి మొక్కుకున్నదట ! దాంతో ముందు మా అక్కయ్య పుట్టిందట. ఆమెకు భ్రమరాంబ అని పేరు పెట్టారు. తర్వాత ఏడేళ్లకు నేను పుట్టాను. నా పేరు శంకర నారాయణ రావు అన్నారు. శంకరుడితో పాటు నారాయణుడు ఎందుకంటే మా ముత్తాత పేరు నారాయణప్ప. దాంతో ఇద్దరు దేవుళ్ళు కవర్ అయ్యారు. అయినా ఎవరి మతం వారికి గొప్ప. ఎవరి కులం వారికి గొప్ప. ఎవరి వంశం వారికి గొప్ప. ఎవరి ప్రాంతం వారికి గొప్ప ! ఈ లెక్కన నా వంశం నాకూ గొప్పేగా. మా ఇంటిపేరు తురిమెళ్ల. దాని గొప్పతనం గురించి మా వంశంలో, మా పూర్వీకుల్లో ఒకాయన చెప్పాడట. ఆయన పేరు తురిమెళ్ల రామమూర్తి అట ! ఆయన ఒక సీస పద్యం రాశాడట ! అందులో ఒక పాదమే నాకు తెలుసు. 'తురిమెళ్ల వారిని తూలపోనాడితే, తూనీగ అగ్నిపై తూలినట్టె' అని రాశారట. అయినా దీని గురించి నేను టముకు వేసుకోవడం తప్పు. 'ఫలానా ప్రాంతం మాది ! ఫలానా మతం మాది ... ఫలానా కులం మాది ... ఫలానా వంశం మాది' అని అందరూ గొప్పగా చెబుతారు. ఇందులో దేనికీ వారు కారకులు కాదు. దరఖాస్తు పెట్టుకుంటే దేవుడు ఓ.కె. చేసి పుట్టించిన వ్యవహారం కాదు కదా ! అంతోటి దానికి గొప్పలు పోవడం ఎందుకు ? పుట్టి ఫలానా ప్రాంతానికి ఇది చేశాను, ఫలానా వంశానికి ఇది చేశాను, ఫలానా మతానికి ఇది చేశాను, ఫలానా కులానికి ఇది చేశాను అని సగర్వంగా చెప్పగలగాలి ! అదే మనిషికి విలువ !

**కంభం ... బంకం :**

మాటల్ని కాస్త అటూ ఇటూ మార్చి జనాన్ని నవ్వించడమో, ఏడిపించడమో నాకు అలవాటు. కానీ మా నాన్న ఇటువంటి పనే చేసినందుకు, ఆయన్ను తెలిసిన వాళ్లందరూ జీవితాంతం ఏడిపించారు. ఇప్పటి ప్రకాశం జిల్లాలో కంభం అనే ఊరు ఉంది. మా నాన్న ఏదో దస్తావేజులో కంభం అని రాయబోయి బంకం అని రాశాడట. ఈ మాత్రం దానికి అందరూ మా నాన్న కనబడ్డప్పుడల్లా బంకం అంటూ ఎగతాళి చేసేవారు.

## అరవై ఏళ్ల పోషణ :

పెద్దలు ఆస్తులు ఎందుకు సంపాదిస్తారో తెలుసుకుంటే వాళ్లను ఏమీ అనబుద్ధికాదు. పైగా చేతులెత్తి దండం పెట్టాలనిపిస్తుంది. మా నాన్న సంపాదన వచ్చే పని ఏమీ చేయలేదు. అయితేనేం మా తాత సంపాదించిన ఆస్తుల్ని 60 ఏళ్లపాటు అరగతీసి తిన్నాం. అంతెందుకు హైదరాబాద్ కూకట్‌పల్లిలోని నా సొంత ఇల్లు ఆయన ఆస్తుల్ని అమ్మి కొనుక్కున్నదే. నా చిన్నప్పుడు చెప్పుకోదగిన ఏ అవసరం వచ్చినా మా తాత సంపాదించి పెట్టిన బంగారాన్నో, వెండినో అమ్మి కావాల్సింది కొనుక్కునేవాళ్లం. అయితే 'తాతల నాటి ఆస్తుల నెల్ల తెగనమ్మి' అని చింతామణిలో సుబ్బిశెట్టి పద్యం ఒకటుంది. అటువంటి కారణాలు కాకుండా మా తిండి తిప్పలకు అంటే తిండికి తిప్పలు లేకుండా ఉండడానికి మాత్రమే మా ఆస్తుల్ని ఖర్చుపెట్టాం.

అదొక్కటే ఆనందం.

## చందాలు ఇవ్వండి ... ఇక్కడే తింటాం :

మనిషికి అందచందాలు ఉండాలంటారు. కానీ మా నాన్నను అడిగితే



'చందాలు' చాలు అంటారు. అది అనడం కాదు చేసి నిరూపించారు కూడా. మార్కాపురంలో శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారి ఆలయం ఉంది. అక్కడ తిరునాళ్ల రోజుల్లో బ్రాహ్మణులకు అన్నదానం చేసే కార్యక్రమం ఉంది. ఇందుకోసం చందాలు వసూలు చేయడానికి కొందరు కార్యకర్తలను రకరకాల ఊళ్లకు పంపేవారట. ఆ కార్యకర్తల్లో మా నాన్న ఒకరు. వెళ్లిన చోటల్లా చందాలు వసూలు చేసి అందులో నుండి మీ తిండి తిప్పలకు, దారి ఖర్చులకు అయిన డబ్బు పోను మిగతా డబ్బు తెచ్చి ఇవ్వండి అని అన్నదాన నిర్వాహకులు చెప్పారట. ఆ రకంగా 'వీళ్లకోసం ముందే డబ్బు ఖర్చు పెట్టే బాధ తప్పింది ... మావే తెలివితేటలు' అని మురిసిపోయారట ! అయితే ఎవరి తెలివి తేటలు వారికి ఉంటాయి. ఎటొచ్చీ ఒకరి తెలివితేటలు ఇంకొకరికి అంతుపట్టవు. మా నాన్న, ఇంకొకాయన చందాల జట్టుల్లో ఒక జట్టు. ఏ ఊరికి వెళితే ఆ ఊళ్లో చందాలు వసూలు చేసిన డబ్బు ఖర్చు పెట్టుకోవడం యధావిధిగా చేశారట. ఒక ఊరికి వెళ్లితే ఏమాత్రం డబ్బు వసూలు కాలేదట. అంతకు ముందు వసూలు చేసిన డబ్బేమో వేగంగా కరిగిపోతోంది. అప్పుడు "మేం చందాలుగా వసూలు చేసిన డబ్బు అంతా అయిపోయింది. మీరు ప్రయాణ ఖర్చులకు డబ్బు పంపితే తిరిగి వస్తాం ... లేకపోతే రాలేం" అని అన్నదాన నిర్వాహకులకు ఉత్తరం రాశారట. ఈ చందాల దందా ఏ చందమో చూస్తే కళ్లు తిరిగిపోతాయి !

**పొగకు 'పొగ' :**

మా నాన్న ట్యూషన్ మాస్టారు. అయితే ఏనాడూ నాకు ఒక్క పాఠం కూడా చెప్పలేదు. కనీసం చదువుకొమ్మని కూడా చెప్పలేదు. కొట్టలేదు ... తిట్టలేదు. అయితేనేం నాకు ఒక అద్భుతమైన పాఠం నేర్పించాడు. అది పాఠం కాదు గుణపాఠం ! అప్పటినుంచి ఇప్పటివరకు ఆ పాఠం మరిచిపోలేదు. మా నాన్నకు బీడీ తాగే అలవాటు ఉంది. నేను నాలుగేళ్ల పిల్లాడిగా ఉన్నప్పుడు ఒకనాడు మా నాన్న బీడీ తాగడం చూశాను. నాకూ తాగాలనిపించింది. అంతే ! 'నాన్నా నేనూ బీడీ తాగుతా' అన్నాను. ఆయన నన్నేమీ అనలేదు. తాను తాగుతున్న బీడీ తీసి నా నోట్లో పెట్టాడు. తట్టుకోలేక కక్కున్నాను. అప్పటినుంచి నేను పొగతాగితే ఒట్టు. ఇది జీవితకాల గుణపాఠం !

పోనీలెండి. ఒక్కసారి అయినా పొగతాగడం వల్ల నాకు ఎంతో మేలు జరిగింది. 'పొగ త్రాగనివాడు దున్నపోతై పుట్టున్' అన్న పద్యం కన్యాశుల్కంలో ఉంది. దున్నపోతు జన్మను ఎత్తవలసిన ఖర్మ నాకు తప్పిపోయింది. ఒక చెడు ఒక మంచికి అంటే ఇదేనేమో !

## 'దొంగ' విజయం :

'ప్రతి పురుషుడి విజయం వెనక ఒక స్త్రీ ఉంటుంది' అంటారు. దీని సంగతేమో గానీ ప్రతి దొంగ విజయం వెనక కచ్చితంగా ఒక వ్యక్తి ఉంటాడు. ఆ వ్యక్తి సజ్జనుడూ కావచ్చు. ఒకడెవడో ఒకరోజు ఉదయం 11 గంటల సమయంలో మార్కాపురంలో మా ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లో ఉన్న అరిగెల బస్తాను




దొంగిలించేశాడు. అంతేకాదు, అరిగెల బస్తాను బయటికి తీసుకొచ్చి పంచలో పెట్టుకున్నాడు. నెత్తిన పెట్టుకోవడం ఎలా అని ఆలోచిస్తున్నాడు. ఈలోగా మా ఇంటి పక్కాయన వచ్చేశాడు. ఆయన పేరు గోలీ కిష్టయ్య. ఇబ్బంది పడుతున్న దొంగను చూసి దయతలచి ఆ బస్తాను ఎత్తి అతడి నెత్తిన పెట్టేశాడు. దొంగ ఉడాయించాడు. మేము ఇంటికొచ్చి ఇంట్లో జరిగిన దొంగతనం చూసి హడావుడి

పడుతుంటే గోలీ కిష్టయ్య 'దొంగ కబురు' చల్లగా చెప్పేశాడు. 'ఎవరో మీ దగ్గర అరిగెల బస్తాను కొనుక్కుని వెళ్లుతున్నాడనుకొని అతడి నెత్తిన పెట్టాను' అని బాధపడ్డాడు. ఆయనకు దొంగతో సంబంధం లేదు. దొంగతనంతో సంబంధం లేదు గానీ 'సేవాతత్పరతే' కొంప ముంచింది. పైగా ఆయన ఎంతో జాగ్రత్త మనిషి కూడా. వాళ్ల ఇంటి గోడ మీద మా ఇంటి కప్పు వేశాము. 'ప్రత్యేకంగా మీకు గోడకట్టే ఖర్చు ఎందుకు ఈ పని చేయండి ఫర్వాలేదు' అని ఆయనే అనుమతిచ్చి ఆ పని చేయించారు. అయినా ఆయన ఎప్పుడూ భయపడేవారు. 'ఆ గోడ ఉమ్మడి గోడ కాదు మాది' అంటూ మూడు రోజుల కొకసారి గుర్తు చేసేవారు. అయినా ఆ గోడ కారణంగా ఎప్పుడూ గొడవలు రాలేదు.

**స్నేహమేరా జీవితం :**

స్నేహమేరా జీవితం ... కులం కాదు, మతం కాదు, ప్రాంతం కాదు. ఇది నిజం. నాకు తాతపూడి ఐజక్‌పాల్ అని ఒక స్నేహితుడున్నాడు. వాళ్ళు ఏ.బి.యం. కాంపౌండ్‌లో ఉండేవారు. నేను వాళ్లింటికి, అతడు మా ఇంటికి తరుచుగా వస్తూ ఉండేవాళ్లం. సంపూర్ణ సనాతన భావాలు ఉన్న మా అమ్మకు ఇది ఇష్టం ఉండేది కాదు. ఆమె నన్ను హెచ్చరిస్తుండేది. అయినే నేను వినేవాణ్ని కాదు. ఆ రోజుల్లో నేను గుంటూరులో నాగార్జున యూనివర్సిటీలో ఎం.ఏ. (తెలుగు) చదువు తుండేవాణ్ని. మార్కాపురం నుంచి ఒకసారి బియ్యం బస్తా రైల్లో వేసుకుని నేనూ, మా అమ్మ గుంటూరు వెళుతున్నాం. మాతోపాటు ఆ రోజున ఐజక్‌పాల్ కూడా గుంటూరుకు వస్తున్నాడు. రైల్లో బాగా రష్ ఉంది. డోర్ దగ్గర మా బియ్యం బస్తా ఉంది. ఐజక్‌పాల్ ఆ బస్తాను గుంటూరు చేరేవరకు చేత్తో పట్టుకుని అలాగే కూర్చున్నాడు. ఈ దృశ్యం చూసి మా అమ్మ కరిగిపోయింది. మతం కన్నా స్నేహమే ముఖ్యంరా అంది. ఐజక్‌పాల్‌తో నేను స్నేహం చేయడాన్ని మెచ్చుకుంది. నిజానికి ఐజక్ పాల్ రైల్లో పడ్డ కష్టం నేను పడి ఉండాల్సింది. నేనేమో తిండికి తిమ్మరాజును పనికి పోతరాజునాయె ! పని నా ఒంటికి పడదు. ఏం చేస్తాను ? చెప్పండి !

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Teepi+Gurtulu**

* * *